వారం రోజుల్లో పరిష్కరిస్తాం: కలెక్టర్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జీవో నెంబర్ 59ని అడ్డం పెట్టుకొని అక్రమంగా ప్లాట్లను పొందిన లబ్ధిదారులపై విచారణను మరింత వేగవంతం చేసి ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ తెలిపారు. బుధవారం జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారంలోనే ప్రక్రియ మొత్తం పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ కర్ణన్ హౌసింగ్ సొసైటీ వారికి హామీ ఇచ్చారు. ఎన్నికల విధుల కారణంగా విచారణలో కొంత ఆలస్యం జరిగిందని రెండు మూడు రోజుల్లో నోటీసులు జారీ చేసి పూర్తి చేయడంతో పాటు న్యాయం చేస్తామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
గురువారం | డిసెంబర్ 07, 2023 | www.navatelangana.com

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా: చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్



ఎన్నికలలో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ నాయకులు అధైర్య పడవద్దని వారికి అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రాణమున్నంతవరకు ప్రజల పక్షాన నిలబడతానన్నారు. ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల నిర్ణయాన్ని శిరసా వహిస్తూ అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తానన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ మాద దనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, వైస్ ఎంపీపీ గొర్ల సరిత వీరయ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

- ఆధైర్య పడకుండా ప్రజా ఉద్యమాలు నడపాలి
- ముఖ్యకార్యకర్తల సమావేశంలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని, ప్రజలకు దగ్గర అయ్యేవిధంగా భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నడపాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని తెలిపారు ఎన్నికల్లో చివరి వరకు కాంగ్రెస్తో పొత్తు ఉంటుందని భావించామని పార్టీ కార్యకర్తల్లో కూడా పొత్తు ఉంటుందని భావించారని కానీ చివరి క్షణంలో ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చిందన్నారు. పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి ప్రజాక్షేత్రంలో పోటీ చేశామని ప్రజలు తమను నమ్మలేదని చెప్పారు. ప్రభుత్వంపై స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వల్ల అతనిపై సానుకూలత నెలకొందని ఆ కోణంలోనే ఆ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించారని చెప్పారు. ఓటింగ్ క్రాస్ అయితే బీఆర్ఎస్ అభ్యర్థి ఎక్కడ గెలుస్తారనే అప నమ్మకంతో ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్కు ఓటు వేసి గెలిపించారని చెప్పారు. ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నడుపుతామని చెప్పారు కొత్తగా ఏర్పడుతున్న ప్రభుత్వం కు, స్థానిక ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను వెంటనే అమలు పరచాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పని చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, భవాండ్ల పాండు,రాగిరెడ్డి మంగా రెడ్డి వినోద్ నాయక్, వరలక్ష్మి, రొంది శ్రీనివాస్, తిరుపతి రామ్మూర్తి, పగిదోజు రామ్మూర్తి, సైదులు, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

గుమ్ముల, బుర్రికి ఘన సన్మానం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్




నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఐదవసారి భారీ మెజార్టీతో గెలుపొందడంతో నల్గొండ పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం క్యాంప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోమటిరెడ్డి గెలుపుతో నల్గొండ నియోజకవర్గంలో ప్రజలు, పార్టీ శ్రేణులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కోమటిరెడ్డి సహకారంతో నల్గొండ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు బోగరి ఆనంద్, బొజ్జ శంకర్, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, 35వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇటికాల శ్రీనివాస్, నాయకులు ఇటికాల శ్రీకాంత్, జానీ యాదవ్, నల్లగొండ అశోక్, జూలకంటి సైదిరెడ్డి,పోలే జయ కుమార్, వంగాల అనిల్ రెడ్డి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, పుట్ట వెంకన్న, గడ్డం భరత్, గూడ శివకుమార్, పగిళ్ల శివ, సుంకి మల్లేష్, తాటి శ్రీను పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యం

- ఆయన లక్ష్య సాధనకై ఐక్యంగా పోరాడుదాం
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున
- ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కులం పునాదులపై జాతినిగాని నీతిని గాని నిర్మించలేమని కుల ఆధారిత సమాజాన్ని కూలదోసి అసమానతలు లేని సమాజాన్ని స్థాపించాలనే అంబేద్కర్



నల్లగొండలో..

లక్ష్య సాధన కోసం పోరాడదాం అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. బుధవారం కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా నల్లగొండలోని డీఈఓ ఆఫీస్ ముందుగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ కొందరు ప్రజా నాయకులు అంబేద్కర్ మాకు స్ఫూర్తి అని చెబుతూనే అంబేద్కర్ రాజ్యాంగాన్ని కూలదోచే కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. స్వేచ్ఛ సమానత్వం సామాజిక న్యాయం కొరకు పోరాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, చేతివృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదే నరసింహ, బొల్లు రవీందర్ కుమార్, అంజిబాబు, వెంకన్న మనోహర్ పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో..

అంబేద్కర్ వర్ధంతిని నల్గొండలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, కౌన్సిలర్లు బోగరి ఆనంద్, బొజ్జ శంకర్, నాయకులు జూలకంటి సైదిరెడ్డి, జానీ యాదవ్, వంగాల అనిల్ రెడ్డి, అశోక్, గురిజ వెంకన్న, గాలి నాగరాజు, నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి, మామిడి కార్తీక్, గోలి రవి, పెరిక చిట్టి, పాదం అనిల్ పాల్గొన్నారు.

డీఎంహెచ్ఓ కార్యాలయంలో..

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ కొండలరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడలో..

మిర్యాలగూడ: అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు కోరారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దళిత బహుజన సంఘాలతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ రాజు, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కొండేటి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి బెజ్జం సాయి, బంగారాల మట్టయ్య, వెంకటయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ గౌస్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దైదరవి, దళిత బహుజన నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో..

మిర్యాలగూడలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2 ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారతీయ న్యాయవాది, ఆర్థిక వేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అయిన డా .బీఆర్ అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఈ రామ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ యన్.కోటయ్య, యస్ యస్ యస్ యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ జె. నరేందర్ రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చర్చి రోడ్డులో..

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా చర్చి రోడ్డు లోని అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించినారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి డాక్టర్ రాజు నల్లగొండ జిల్లా ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి ఎస్సీ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు మాదుగుల శ్రీనివాస్ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్ మాల మహానాడు నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నాగటి జోసెఫ్ శివనేని ప్రకాష్ మంగలి బిక్షం తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలలో..

చిట్యాలటౌన్ : కుల రహిత సమాజం కోసం జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత పని చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో బుధవారం సీపీఐ(ఎం), కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, చంద్రమౌళి, కెవిపిఎస్ జిల్లా నాయకులు బొడ్డు బాబురావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, జి రమేష్, కిరణ్, పోకల జెరూం ప్రసాద్, బోడ శ్రీను, పాల క్రిష్ణ, గ్యార మారయ్య, సైదులు, డేవిడ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరికీ ఆదర్శం: మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి

అంబేద్కర్ అన్ని మతాలు, కులాలు, వర్గాలకు చెందిన వారికి ఆరాధ్యుడయ్యాడని, ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించాడని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ప్రధాన కూడలిలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసుతో హాజరై విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.



చింతపల్లిలో..

చింతపల్లి: అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు మీద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గౌని గీత జంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, వార్డ్ సభ్యులు పోలమోని అయోధ్య, కొండ్రెడ్డి రాములు, కురుమేటి వెంకటరమణ, కురుమేటి రామకృష్ణ, పోలమోని శేఖర్, గాదగోని వెంకటయ్య గౌడ్, మైనార్టీ సెల్ నాయకులు ఎండి ఇబ్రహీం కురుమేటి కృష్ణయ్య తదితరులున్నారు.

తిరుమలగిరిసాగర్: అంబేద్కర్ 67వ వర్ధంతని బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ నాయక్, నాయకులు శాగం రాఘవరెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ కలసాని చంద్రశేఖర్,మండ యూత్ అధ్యక్షుడు అనుముల అంజి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్ కె రహీం, సర్పంచ్ శాగం శ్రవణ్ కుమార్ రెడ్డి, మండల ఎంపిటిసిల పోరం అధ్యక్షుడుపుట్లూరి రాజ శేఖర్ రెడ్డి, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు పిట్టల తిరుమల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగెండ్ల బాస్కర్ రెడ్డి, చెరువు చైర్మన్ పిట్టల కృష్ణ, మాజీ ఎంపిటిసి బీలునాయక్, పసుపులేటి కృష్ణ, ఆంగోత్ పాండునాయక, నల్లబోతు సైదయ్య, అల్లం నాగరాజు, బ్రహ్మం, అంజిరెడ్డి, పకీర పాల్గొన్నారు.

మాడుగులపల్లి: మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా ఇంచార్జి పుల్లెంల సతీష్ ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బాణాసంచా పేల్చి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. అనంతరం పుల్లెంల సతీష్ మాట్లాడారు. ఈ కార్యక్రంలో పాతకోటి అరుణ్,ఉదయ్, నరేష్, ఉపేందర్, చినబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండలో..

దేవరకొండ: అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్‌లో సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అంబేద్కర్ దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, ఎండి మైనోద్దీన్, జూలూరి వెంకట్రాములు,జక్క మాధవ రెడ్డి, పగిల్లా బుచ్చయ్య తోటపల్లి నాగేష్, నీల వెంకటయ్య అలమోని మల్లయ్య, కె ఆనంద చారి, జక్క కృష్ణారెడ్డి, జాకీర్, మల్లచారి, బక్కయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి. దామోదర్ రెడ్డి, అంకం చంద్రమౌళి, పంగులూరి లింగయ్య, కే .నారాయణరెడ్డి, ఆకులపల్లి ఐజాక్, మహమ్మద్ యూసుఫ్, పగిడిమర్రి సత్యమూర్తి పాల్గొన్నారు.

పెద్దవూర: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి పెద్దవూర మండల కేంద్రంలో జాతీయ నాయకుల విగ్రహాల కూడలిలో బుధవారం సంఘసంస్కర్త రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమం పెద్దవూర జాతీయ నాయకుల విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు పులిమాల కృష్ణారావు, బొంగరాల వెంకటేశ్వర్లు టిఎమ్ఆర్పిఎస్ నాగార్జున సార్ నియోజకవర్గ ఆరో వార్డు నెంబర్ ఊరే మధు, ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుమల దుర్గయ్య, చిలుముల తరిబిక్షం, రమావత్ చందు, రమావత్ జయరాం, పాపయ్య యాదవ్, రామావత్ బికోజి ఈ కార్యక్రమం పాల్గొన్నారు.



పెద్దవూరలో..

నకరేకల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు, నాయకులు పూజర్ల శంభయ్య, వేముల పుష్ప, మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, లింగాల వెంకన్న, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, మంగినపల్లి రాజు, నకిరేకంటి నరేందర్, కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, కొండ వెంకన్న, అంబేద్కర్, గుండ్లపల్లి యాదగిరి, రమేష్, క తిరుపతయ్య, అంజయ్య నాగులవంచ వెంకటేశ్వర్లు, యానల లింగారెడ్డి, ఆరూరి రమేష్, యాస కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో...

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక కృష్ణ, నాయకులు వంటిపాక వెంకటేశ్వర్లు, తాగేశ్వర్, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో..

హాలియా: అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆకురాతి అమృతయ్య, పల్ రెడ్డి నిర్మల, మందా సైదులురావు గౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్త్యా సునీత, గారపాటి శ్యామల దేవి, తీగల మల్లికార్జున్, యాదగిరి, కోరేపాక చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని మారియా మున్సిపాలిటీ ఆఫీస్ ముందు మండల యూత్ కాంగ్రెస్ మరియు ఎస్సీసెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మలిరెడ్డి లింగారెడ్డి, టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పొదిలి కృష్ణ, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు పిల్లి అంజనేయులు, అన్నపాక శ్రీనివాసులు, తక్కేళపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ పాల్గొన్నారు.

కేతపల్లి: అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. కేతేపల్లిలో బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, లింగయ్య, నాగయ్య, సిఐటియు ఆధ్వర్యంలో కొండ కిందిగూడెంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అదిమల్ల సుధీర్ సింగిల్ విండో డైరెక్టర్ వంగూరి ఇస్సాక్ పెరిక మల్లయ్య దొంతం లింగయ్య పుట్ట సతీష్ కేశాబాయిన సతీష్ చలమంద ప్రభాకర్ అబ్రహాం శివ పలువురు పాల్గొన్నారు.



నూతన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-నకిరేకల్

నల్లగొండ జిల్లాలో నూతన ఎమ్మెల్యేలుగా గెలుపొందిన శాసనసభ్యులను బుధవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఎల్లా హెూటల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీధర్ రవీందర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నల్గొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన జానారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

హైదరాబాదు ఎస్పిఆర్ శ్రీరస్తు కన్వెన్షన్, సాగర్ రోడ్డు ఇంజాపూర్‌లో పల్లెం వెంకటరెడ్డి విజయలక్ష్మిల కూతురు వీణశ్రీ ప్రసాద్ ఉదయ్ బండోద్కర్‌కి ఇచ్చి వివాహం చేయగా.. బుధవారం వారిని మాజీమంత్రి జానారెడ్డి, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, చింతపల్లి సర్పంచ్ ప్రభావతి సంజీవరెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య, పెద్దవూర ఉప సర్పంచ్ మట్టపల్లి ప్రదీప్ రెడ్డి, మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, అనుముల కోటేష్, కొంపల్లి శ్రీను, చలమాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.



మొక్కు తీర్చుకున్న గ్రామశాఖ అధ్యక్షుడు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం భారీ మెజారిటీతో గెలుపొందగా.. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామశాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న గౌడ్ గ్రామంలోని దేవాలయంలో బుధవారం 1001 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. జిల్లా నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల రమేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నందిపాటి మహేష్, మాజీ సర్పంచ్ బోయపల్లి స్వామి, వార్డు సభ్యులు నగేష్, నాగశంకర్, పార్టీ సీనియర్ నాయకులు వరికుప్పల మైసయ్య, శిరసు ఇద్దయ్య, ఆవుల పెంటయ్య, బోయ లింగస్వామి, కట్టెల లింగస్వామి, కొత్త నాగరాజు, కొండ శేఖర్, హెచ్చు నర్సింహ, దేశపాక మధు, ఆవుల శ్రీను, పరమేష్, బొజ్జ శంకర్, యూత్ నాయకులు ఉమర్, దయాకర్, సతీష్, వేణు, జున్ను, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



రైతులను ఆదుకోని నష్టపరిహారమివ్వాలి

నవతెలంగాణ-చింతలపాలెం



రైతులను ఆదుకోని నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మండలంలో మిరపసాగుకు రూ.6వేలు, పత్తి సాగుకు ఎకరాకు రూ.4 వేలు ఖర్చు చేశారన్నారు.మిచౌంగ్ భారీ తుఫాన్ వల్ల మిరప, పత్తి, వరి సాగు రైతులు బాగా నష్ట పోయారని వాపోతున్నారు. మిరపకు ఒక ఎకరానికి రూ.2 లక్షలు, పత్తి రూ.లక్ష, వరి రూ.50 వేలు పెట్టుబడి పెట్టామని, ఇప్పుడు పూర్తి నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించి, ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం ఎకరానికి రూ.2లక్షల చొప్పున ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కంకణబద్ధులు కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువత కంకణబద్ధులు కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.భారత రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ అణగారిన వర్గాలు,బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు రావడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు.ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే అనేక వర్గాలు దేశ వ్యాప్తంగా ఫలాలను పొందుతున్నారని కొనియాడారు.స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లవుతున్నా సామాజిక న్యాయం అమలు కావడంలేదన్నారు.కులవివక్ష సమస్య పట్టి పీడిస్తుందన్నారు.ఆయన ఆశయాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, చిన్నపంగనర్సయ్య, పిండగగోపి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపోటములు సహజం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, సీపీఐ(ఎం) ఏనాడూ ఓట్లు, సీట్ల ప్రాతిపదికన ముందుకెళ్లలేదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని అమరవీరుల భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన పార్టీ నిరంతరం పోరాటాలు సాగిస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడి కాంగ్రెస్‌కు అధికారం దక్కేలా జరిగిందన్నారు.రానున్న రోజుల్లో జరిగే పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేలా చొరవ చూపాలన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు,జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గిబ్రహ్మం,ఎస్‌కె.యాకుబ్,కె.అనంతప్రకాష్, మండ కార్యదర్శి పి. హుస్సేన్ ,సిరికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



దొండపాటి శ్రీనివాస్‌రెడ్డికి జోహార్లు

నవతెలంగాణ-నేరేడుచర్ల

సీపీఐ(ఎం) టౌన్ కమిటీ సభ్యులు దొండపాటి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన పార్థివదేహానికి ఆ పార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ టౌన్ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ శ్రీనివాస్‌రెడ్డి చదువుకునే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారన్నారు.కాలేజీ రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని బలోపేతం చెందడంలో నేరేడుచర్లలో కీలకపాత్ర పోషించారన్నారు.రాజీవ్‌గాంధీ మరణించిన సందర్భంగా నేరేడుచర్ల జరిగిన ఘర్షణలో శ్రీనివాసరెడ్డి 3 నెలలు పార్టీ కోసం జైలు జీవితాన్ని గడిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.పాత నేరేడుచర్లలో పార్టీ బలోపేతం కోసం ఆయన కుటుంబం ఎంతో కృషి చేసిందన్నారు. ప్రస్తుతం పార్టీ సభ్యునిగా, నేరేడుచర్ల పట్టణ కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు.జోహార్లు అర్పించిన వారిలో పార్టీ నాయకులు కుంకు తిరుపతయ్య, పార్టీ 8 వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, ఆనెగంటి మీనయ్య, నీలరామ్మూర్తి, ఎడ్ల సైదులు, ఎస్‌కె ఆఫీస్, సట్టు శ్రీను, చిన్న శ్రీను, నూకల కిరణ్‌రెడ్డి, విశ్వనాథం, కోదాటి సైదులు,గుర్రం ఏసు, పొనుగోటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బీసీలకు కేబినెట్‌లో మంత్రులుగా అవకాశం కల్పించాలి



నవతెలంగాణ-తిరుమలగిరి

బీసీలకు కేబినెట్‌లో మంత్రులుగా అవకాశం కల్పించాలని బీసీసంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు.బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్యకార్యకర్తలసమావేశంలో ఆయన మాట్లాడారు.నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న ఎనుముల రేవంత్‌రెడ్డికి బీసీసంక్షేమ సంఘం తరపున హృదయ పూర్వశుభాకాంక్షలు తెలిపారు.రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రివర్గ కేబినెట్‌లో బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు సముచితస్థానం కల్పించి బడుగు, బలహీనవర్గాల పక్షాన నిలబడాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది బీసీలు ఉన్నారు కాబట్టి బీసీల యొక్క జనాభా ప్రాతిపదికన బీసీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలలో ఒకరికి ఉపముఖ్యమంత్రిగా, మంత్రులుగా అవకాశం కల్పించి సామాజికన్యాయం పాటించాలని కోరారు. క్యాబినెట్లో బీసీలకు అవకాశం దక్కుతుందని చెప్పి సమస్త బీసీలోని కులాలు ఆశతో ఎదురు చూస్తున్నాయన్నారు.జనగణనలలో కులగణన చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికలలో 27శాతం నుండి 42 శాతానికి రిజర్వేషన్లు కల్పిస్తామని, బీసీల యొక్క సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం ద్వారా ఈరోజు బీసీ లోని కులాలు అందరు కూడా ఏకతాటి మీద వచ్చి ప్రభుత్వం ఏర్పాటులో బడుగు, బలహీన వర్గాల కృషి ఉందన్నారు.దానిని వమ్ము చేయొద్దన్నారు.ఈ సమావేశంలో బీసీసంక్షేమ సంఘం నాయకులు ఎలిసోజు చంటిచారి, తాళ్లపల్లి లింగయ్యగౌడ్,మడిపల్లి అశోక్‌గౌడ్, శీలం ఉపేందర్‌గౌడ్, మహేష్‌గౌడ్, తరుణ్, వంగరిబ్రహ్మం, దేవులపల్లి గణేష్, దుస్స రామ్మూర్తి, కిరణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



భద్రాచలంలో మొక్కు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కోదాడరూరల్


నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,పద్మావతి దంపతులు శాసనసభ ఎన్నికల్లో హుజూర్‌నగర్, కోదాడ రెండు నియోజకవర్గాల్లో అధిక మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా కోదాడ కాంగ్రెస్ నాయకులు రామినేని శ్రీనివాసరావు, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఈదుల కృష్ణయ్య, ఆలేటి రాంబాబులు భద్రాచలం సీతారామచంద్రస్వామి వారిని బుధవారం దర్శించుకొని మొక్కు చెల్లించుకున్నారు.ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పద్మావతిల నాయకత్వంలో రెండు నియోజకవర్గాలు అభివృద్ధి పథంలో నడవడం ఖాయమని తెలిపారు.

వాడవాడనా బీఆర్.అంబేద్కర్ వర్ధంతి

నవతెలంగాణ-తుంగతుర్తి

అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఊరువాడా ఘనంగా నిర్వహించారు.మండలకేంద్రంతో పాటు,మండ పరిధిలోని వివిధ గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు వీరబోయిన గంగరాజు, ఉప్పుల రాంబాబు, ఉప్పుల లింగయ్య, ఉప్పుల శ్రీను, పవన్, నవీన్, వెంకన్న, వీరబోయిన శ్రీశైలం ,కార్తీక్ ,మధు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీ నారాయణ దళితసంఘం నాయకులతో కలిసి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో 15 వ వార్డు కౌన్సిలర్ షఫీ, టీఎంఆర్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజుమాదిగ, చీమ శ్రీను,కర్ల సుందరబాబు, కుడుముల శ్రీను, సిద్దలరాంబాబు, కర్లకమాన్, గద్దంఏసు, పందిశంకర్ తదితరులు పాల్గొన్నారు.


పెన్‌పహాడ్

అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసిన పార్టీ కాంగ్రెస్ అని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు.పట్టణంలోని


నూతనకల్

పెద్దమసీద్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కందుల కోటేశ్వరరావు,కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్,కోటిరెడ్డి,డేగా శ్రీధర్, రజనీకాంత్, బజాన్, బాగ్దాద్, దాదావలి,సైదిబాబు, దావల్, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా అంబేద్కర్ ఆశయాలు సాధించాలని చిమిర్యాల సర్పంచ్ కొండా శైలజ అన్నారు. మండలపరిధిలోని చిమిర్యాల గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కొండాపూర్ణ చందర్‌రావు, గ్రామ యువత పాల్గొన్నారు.


సూర్యాపేటలో

ఆత్మకూరుఎస్ : మండలకేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ములకలపల్లి కరుణాకర్, యాతాకుల ప్రవీణ్, బొడ్డు లింగయ్య, బొడ్డు సునీల్‌బొడ్డు,సందీప్, మధు, నవీన్, సాయి, మహేష్,రమేష్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే బడుగు, బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాలలో అవకాశాలు లభించాయని, భారత రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించిందని కాంగ్రెస్ మున్సిపల్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఖమ్మంఎక్స్‌రోడ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్‌ఆలీ ఆధ్యక్షతన ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్ర మంలో పార్టీ అధికారప్రతినిధి కుంద మల్ల శేఖర్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, గాజుల రాంబాయమ్మ, కౌన్సిలర్ వేములకొండ పద్మ, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలకేంద్రంతో పాటు మండలంలోని దూపహాడ్ గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి డీబీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం మండల నాయకులు దుబని మల్లేష్‌యాదవ్, దూపహాడ్ గ్రామంలో సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాలు, పేరం సైదులు, జావిద్, దగ్గుపాటి విజయ్, ఉప్పల గణేష్, ఉపేందర్, ప్రవీణ్, వెంకన్న, వీరయ్య, నాగరాజు, పవన్, రాజు, సైదులు, విజయ్, మల్లేష్, కత్తి మహేష్, జీల్లేపల్లి కిరణ్, పల్లేటి సతీష్, వంశీ, కిరణ్, గోపి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరి



తిరుమలగిరి : మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం, చౌరస్తా, కళాశాలలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని రాజశేఖర్, కమిషనర్ దండు శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిసోజు నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకరి జనార్దన్, దుంపల కృష్ణారెడ్డి కందుకూరి లక్ష్మయ్య ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తిరుమణి యాదగిరి, హీరూ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, జమ్మిలాల్,హఫీజ్, ఫత్తేపురం సుధాకర్, దాచేపల్లి వెంకన్న, కిష్టానాయక్, దానియేలు, భాస్కర్ నాయక్, కౌన్సిలర్స్ బత్తుల శ్రీను, గిలకత్తుల రాముగౌడ్,అధ్యాపకులు,శ్రీను, రాజు, ప్రభాకర్, గాదరబోయిన లింగయ్య, వీరన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే బడుగు, బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాలలో అవకాశాలు లభించాయని,భారత రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీలకు చట్టసభలలో రిజర్వేషన్ లను కల్పించిందని సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నాయకులు భారత రాజ్యాంగ రూపకల్పన భాధ్యతలను డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌కు అప్పగించారని తెలిపారు. ప్రపంచానికి దిక్సూచి వంటి రాజ్యాంగాన్ని అంబేద్కర్ అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, నాయకులు జటంగి గణేష్‌యాదవ్,రవి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.


కోదాడ


తుంగతుర్తిలో.



రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు

- కాంగ్రెస్ జిల్లా నాయకులు బద్ధం ప్రవీణ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా గురువారం ఎల్‌బీస్టేడియంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ జిల్లానాయకులు బద్ధం ప్రవీణ్‌రెడ్డి బుధవారం శుభాకాంక్షలు తెలియజేశారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఒక సైనికుడిగా పనిచేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందిన గొప్ప నాయకుడని కొనియాడారు.కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఇక రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బొక్క హరీష్, కొత్త శ్రీనివాస్, బోకూరు సతీష్‌రెడ్డి,బద్ధంనిఖిల్, కృష్ణారెడ్డి,సామ గణేష్‌రెడ్డి పాల్గొన్నారు.

మిచౌంగ్ తుఫాన్‌తో రైతన్నలు విలవిల

నవతెలంగాణ-కోదాడరూరల్

మిచౌంగ్ తుఫాన్‌తో రైతన్నలు విలవిలలాడుతున్నారు.చేతికి వచ్చిన పంట తుఫాను ప్రభావంతో నోటికాడికి రాకుండా పోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలు ఈదురు గాలుల వలన అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కౌలు రైతు మీసాల ఏసోబు ఎకరం పొలంలో వేసిన బంతి తోట పూర్తిగా నీట మునిగి, మొక్కలు నెలకు వాలడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నాడు. సుమారు లక్ష రూపాయల పెట్టుబడితో బంతితోట వేశానని, అనుకోకుండా వచ్చిన తుఫానుతో ఆర్థికంగా నష్ట పోయినట్టు ఆవేదన చెందుతున్నాడు. ప్రభుత్వం స్పందించి తనను ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నాడు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
గురువారం | డిసెంబర్ 07, 2023 | www.navatelangana.com



కాబోయే సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సతీష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆలేరు పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షులు, పోరాల్ల సతీష్ హైదరాబాదులో ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కాబోయే సీఎంకు పూల బోకే అందజేసి అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఎం పదవికి రేవంత్ రెడ్డి ఎన్నిక పట్ల హర్షం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రి గా ప్రకటించడం తో ముస్లిం మైనార్టీల తరపున టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ తాహెర్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడానికి కీలక పాత్ర పోషించిన పీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి ని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి కీలక పాత్ర పోషించిన ముస్లిం మైనారిటీ సమాజానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కాబోయే ముఖ్యమంత్రి కి క్యాబినెట్ మంత్రులకు విజయ సాధించిన శాసనసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 64వ వర్ధంతి సందర్భంగా కొలనుపాక లో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ దేశం కోసం రాజ్యాంగ నిర్మాణం చేసి ప్రజాస్వామ్యానికి పునాదులు వేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ నాయకులు గడ్డం నాగరాజు, బల్లెపు సంపత్ కుమార్, మేకలచంద్రశేఖర్ , బీఆర్ఎస్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగ స్వామి , గొట్టంవిజేందర్‌రెడ్డి , వార్డ్ మెంబర్లు, అమృతం బాలరాజ్, జంగా పరశురాములు, గడ్డం. సిద్దులు, చాడ రాజు, గంధ మల్ల నరేష్, జూకంటి శ్రీను, బల్లెపు శ్రీకాంత్, మామిడాల కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్..

ఆలేరు పట్టణంలో

బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని ఆలేరు మున్సిపల్‌చైర్మెన్ వస్పర్



సంస్థాన్ నారాయణపురం..

శంకరయ్య అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్,ఆలేరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మెన్ పోరెడ్డి శ్రీనువాసు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలకొండ డైరెక్టర్ ఆడెపు. బాలస్వామి, ఆర్డీఏ నెంబర్, పంతం. కృష్ణ, వార్డ్ కౌన్సిలర్ బేతి రాములు, ఆత్మ చైర్మన్ జల్లి. నరసింహులు, ఆలేరు బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్, ఆలేరు మాజీ సర్పంచ్, దాసి సంతోష్, మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్,బింగి రవి, జింకల రామకృష్ణ, దయ్యాల సంపత్, చిమి శివమల్లు, సీసా సత్తయ్య, జూకంటి వెంకటేష్, ఎండి.ఫయాజ్, ఎస్కే మహమూద్, టింకు, చందు, ప్రవీణ్,నాగిళ్ల. రాజు,ఎండి. జమాల్, పార్టీ సోషల్ మీడియా కన్వీనర్లు కటకం. బాలరాజు, బాసాని. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 64 వర్ధంతి ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంగ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, ఎగ్గిడి శ్రీశైల, ఎమ్‌డి .జైనోద్దీన్, వల్లెపుఉప్పలయ్య, సందుల సురేష్ , పిక్క శ్రీనివాస్,మన్నే సంతోష్, పాము అనిత, కుళ్ళ నర్సింహులు, బీజాని భాస్కర్,ఎమ్ డి.బాబా , సుంకరి విక్రమ్, మోరిగాడి సిద్దులు , బరిగే శ్రీను, జెట్ట సిద్దులు, కందడి. ప్రకాష్ రెడ్డి, మైల.వెంకటేష్, చిన్నం. యాదగిరి, మక్బుల్,



భువనగిరి...

ప్రకాష్, లక్ష్మీపతి, రాము , క్రాంతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో

ఆలేరు పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధతి సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే. శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శులు పులిపలుపుల మహేష్ ,కటకం రాజు ,పట్టణ ఉపాధ్యక్షులు కళ్లెం రాజు, ఎనగందుల రమేష్, పగడాల శ్రీనివాస్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు తోట మల్లయ్య ,సముద్రాల శ్రీనివాస్, మాకసూద్, కటకం వెంకటేష్ , పత్తి రాములు, తోట వెంకటయ్య హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం :మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రేడ్డి, బీజేపీ జిల్లా నాయకులు సూరపల్లి శివాజీ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నుండి వలిగొండ యాదయ్య,కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి,ఏపూరి సతీష్,కాంగ్రెసు పార్టీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, గ్రామశాక అధ్యక్షులు జక్కిడి చంద్రరేడ్డి,మహమ్మదాబాదు గ్రామ సర్పంచి ప్రజ్ఞారెడ్డి,కాంగ్రెస్ నాయకులు ముద్దంగుల నర్సింహ, బిఎస్పి నాయకులు ఈసం సోమేశ్వర్,అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు బల్లెం



వలిగొండరూరల్...

రాముస్వామి,మాలమహానాడు జిల్లా నాయకులు మహేశ్వరం స్వామి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో అంబేద్కర్ భవనంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, కావటి నరేష్, జిట్టబోయిన జహంగీర్, నార్కట్పల్లి మల్లేష్, కావటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : ప్రతి ఒక్కరు డాక్టర్ అంబేద్కర్ గారి ఆశయ సాధనకు కృషి చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ అన్నారు. బుధవారం డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ గారి 67వ వర్ధంతి సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సందేల మహేష్, వెలువర్తి శ్రీకాంత్, మహేష్, రవితేజ, కిరణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు నలగొండ శివశంకర్, నాయకులు పాల్గొన్నారు

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కరకాల రమేష్ రాష్ట్ర నాయకులు ములుగు రాములు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు కే రాజశేఖర్ రెడ్డి పి శ్రీనివాస్ బి. సుభాష్ పాల్గొన్నారు.

జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాస మల్ల సుదర్శన్ దోనకొండ రాములు నిలుగొండ శివశంకర్ కొంచెం రాజు భక్తుల బాబు పాల్గొన్నారు.

వేర్వేరుగా జరిగిన కార్యక్రమాలలో అంబేద్కర్ కు పలువురు పూలమాలవసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్లు ఈరపాక నరసింహ పడిగల రేణుక ప్రదీప్ వెంకట్



రాజాపేట..

నాయక్ అందశంకర్ దళిత గిరిజన ప్రజాసంఘాల నాయకులు ఇటుకల దేవేందర్, కుతాడి సురేష్, సిరిపంగ శివలింగం దుబ్బ రామకృష్ణ, బర్రె సుదర్శన్, భాస్కర్ నాయక్, కర్తాల శ్రీనివాస్, సిర్పంగ సుభాష్, సిల్వర్ రమేష్, కృష్ణయ్య దర్గాయి జహంగీర్, కోళ్ల జహంగీర్, బర్రె దాస్ బుసపాక నరేష్ అందే నరేష్ లు పాల్గొన్నారు.

రాజాపేట: అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని పారు పల్లి గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నివాళులు అర్పించారు.ఆ మహనీయుడికి నివాళులు అర్పించిన వారిలో సర్పంచి ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి, భూపతి బాలరాజు సిద్దులు, భూపతి కిషన్, జానకి రాములు, బర్మా శ్రీశైలంపాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్: దండు మల్కాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా దండు మల్కాపురం ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ప్రశంసించారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ రాసినా ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని



అన్నారు. బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలు ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు.గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునుకుంట్ల రాజుగౌడ్ వార్డు సభ్యులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్,విజయ్ కుమార్,సుక్క కృష్ణ ,ఎలువర్తి రవి,చిట్టెంపల్లి జంగయ్య,మల్కాజ్గిరి బాబు ,అంజాద్,గౌస్ ఖాన్,పల్లె భూపాల్,పంతంగి రమేష్, యాదగిరి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



రమనేశ్వరంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో గల రమనేశ్వరంలో కార్తీక మాసం సందర్భంగా గత ఐదు రోజులుగా ప్రత్యేక పూజ కార్య క్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రమణానంద మహర్షి మాట్లాడుతూ పరమశివుని దశావతారంలో దశ మహా భైరవులని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలలతో పాటు తెలంగాణ వ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనావేసి పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మిగ్‌జాం తుఫాన్ వల్ల రాష్ట్రంలో అనేక జిల్లాల్లో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం రైతాంగానికి పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వాని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి మాటూరు బాల రాజ్ గౌడ్ లు కోరారు. బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకేసారి 18 సెంటి మీటర్లకు పైగా వర్షం కురవడంతో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అదే విధంగా టమాట, వంగ, బీర, బెండ తోటలు కూడా దెబ్బతిన్నాయి. చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదకు గురౌతున్నారు. కల్లాల్లో ఉన్న వరి తడిసిపోవడంతో మొలకలొచ్చే పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా కల్లాల్లో ఉన్న మిర్చి కూడా తడిసి తీవ్రంగా నష్టం వాటిల్లింది. కోత దశలో ఉన్న వరి పంట కూడా నేలరాలి దెబ్బతిన్నది. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని తక్షణం అంచనా వేసి నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు రూ.20,000, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.40,000లు చెల్లించాలిని కోరుతున్నాం. వర్షాల వల్ల మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

మాజీ మంత్రి జగదీశ్‌ను కలిసిన బిక్షమయ్య



నవతెలంగాణ-ఆలేరుటౌన్

సూర్యాపేట శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి విద్యుత్ శాఖ మంత్రి, గుంటకండ్ల. జగదీశ్వర్ రెడ్డి ని, ఆలేరు మాజీ శాసనసభ్యులు, బూడిద.భిక్షమయ్య గౌడ్ బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సూర్యాపేట ఎమ్మెల్యేగా 3వసారి హ్యాట్రిక్ సాధించినందుకు అభినందించి శాలువతో ఘనంగా సన్మానించారు. శాసనసభ ఎన్నికలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలువురు ఎమ్మెల్యేలు పరాజయం చెందడం గురించి వారు చర్చించారు. రానున్న సర్పంచుల, ఎంపీటీసీ, జెడ్పిటిసి , పార్లమెంట్ ఎన్నికల గురించి, ముందస్తుగా చేపట్టనున్న కార్యాచరణ గురించి మాట్లాడారు. ఎన్నికల అనంతరం జగదీశ్‌ని బిక్షమయ్యగౌడ్ కలవడం తో రాజకీయ వాతావరణం సంతరించుకుంది.



శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-బీబీనగర్

భువనగిరి, నల్గొండ ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను బుధవారం హైదరాబాద్ లో గచ్చిబౌలి వద్ద ఎల్లా హోటల్లో ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా నాయకులు పోట్వోల్ల శ్యామ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్, చెరుకు అచ్చెయ్య గౌడ్, లు నూతన ఎమ్మెల్యేల ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

బీర్ల ఐలయ్యకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి యాబై వేల మెజారిటీతో విజయం సాధించిన బీర్ల ఐలయ్య కు నూతన మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింహులు, భువనగిరి జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య లు డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్వీ హోటల్‌లో జరిగిన ఆ సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కురుమ సామాజిక వర్గానికి చెందిన నాయకులు బీర్లఐలయ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఆలేరు ప్రజలకు సమావేశంలో వారు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని కురుమ సామాజిక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలో ఏకైక ఎమ్మెల్యే గా గెలుపొందిన బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా బీసీ లకు న్యాయం జరుగుతుందన్నారు. ఈనెల 7 న జరిగే ప్రమాణస్వీకారం కార్యక్రమంలో కురుమలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూకంటి రవీందర్, రాష్ట్ర కార్యదర్శి డోకె బాలకృష్ణ, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పేరపు రాములు,జానా సత్యనారాయణ, మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ కళ్ళెపల్లి శ్రీశైలం, భువనగిరి పట్టణ అధ్యక్షులు మోటె సత్యనారాయణ, తుర్కపల్లి మండల అధ్యక్షులు గుండా భాస్కర్, నాయకులు కంకల కిష్టయ్య,ఎడవెల్లి పర్వతాలు, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ లు పాల్గొన్నారు.

రాజాపేట: ఆలేరు ఎమ్మెల్యే బీసీ బిడ్డ బీర్ల ఐలయ్యకు తెలంగాణ మంత్రివర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ కోరారు. బుధవారంమండలకేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏకైక బీసీ అభ్యర్థి బిర్లా ఐలయ్యకు ఆలేరు ప్రజలు ఆలేరు చరిత్రలోనే కనువిని ఎరుగని రీతిలో భారీ మెజారిటీ అందించి కాంగ్రెస్ పార్టీకి కానుకగా అందించారన్నారు. జనాభా ప్రకారం బీసీలకు మంత్రివర్గంలో 50 శాతం అవకాశాలు కల్పించాలని పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు డాక్టర్ ఎలేందర్, డాక్టర్ బర్ల మహేందర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిచిన బీర్ల ఐలయ్య కి తెలంగాణ క్యాబినెట్లో చోటు కల్పించాలని



రాజాపేట..

యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ సెల్ పక్షాన ,బడుగు బలహీన వర్గాలకు,చెందిన బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గంలో సుమారు 50 వేల మెజార్టీతోగెలుపొందిన బిర్లా ఐలయ్య మంత్రివర్గంలోచోటు కల్పించాలని రాజాపేట ఓబీసీ సెల్ పక్షాన కోరారు. బుధవారం రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో సుధాకర్ మీడియాతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ మండల అధ్యక్షులు బొంత సుధాకర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,శార నవీన్,బొడ్డు సురేష్,బొంత



భువనగిరిరూరల్.

రాజు,గుజ్జుక ఉపేందర్,సట్ట శ్రీకాంత్, పల్లెపాటి స్వామి, ఓ బి సి శాఖ అధ్యక్షులు నంగునూరు నరేష్, బిర్లా యువసేన అధ్యక్షులు చాడ బంగారు, ఎన్. ఎస్. యు. ఐ అధ్యక్షులు బడే రేవంత్, వర్కల కార్తీక్,బడే అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : జిల్లా బడుగు బలహీనవర్గాల నాయకులు ఆలేరు ఎమ్మెల్యే, బీర్ల ఐలయ్యకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుంగ కుమార్ అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోనే ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. నల్లగొండ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటు,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి లభించినట్లయితే ,ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వెనుకబడిన ఆలేరు ప్రాంతానికి తగిన ప్రాధాన్యత కల్పించినట్లు అవుతుందని ,అభివృద్ధి సంక్షేమ పనులు వేగవంతంగా జరుగుతాయని తెలియజేశారు.

బొమ్మలరామారం: ఆలేరు నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్యకు తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వంలో క్యాబినెట్ హోదా ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని బొమ్మలరామరం మండలం రామలింగంపల్లి ఎంపీటీసీ ఎర్వ హేమంత్ రెడ్డి కోరారు.బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..సుమారు 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతం మంత్రిత్వ శాఖకు నోచుకోలేదని ఐలయ్య మంత్రి పదవి ఇచ్చినట్లయితే ఈ ప్రాంత అభివృద్ధితో పాటు అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆలోచించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎం): రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా 50వేల మెజార్టీతో గెలిచిన ఓబీసీ కుటుంబానికి చెందిన బీర్ల ఐలయ్యకు రాష్ట్రంలో ఏర్పడనున్న నూతన మంత్రివర్గంలో స్థానం కల్పించి బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా కార్యదర్శి ఎలగందుల మహేష్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కట్టుబడి పార్టీ జనాభా దామాషా ప్రకారం మంత్రి పదవులను కేటాయించాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వడంతో సబ్బండ ఓ బి సి వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిత్తార్ల అనిల్, మొలుగూరి రాజు, గుండెగాని కిరణ్, లోడి మహేష్, తొండల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



దళిత బహుజనల దీవెనతో ఐలయ్యకు భారీ మెజారిటీ

నవతెలంగాణ-ఆలేరుటౌను

దళిత బహుజనల దీవెనతోనే కాంగ్రెస్ పార్టీ ఆలే రు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీలో నిలిచిన ఆలేరు ఎమ్మెల్యే, బీర్ల ఐలయ్యకు 50 వేల భారీ మెజార్టీ లభించిందని, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, చిలుక కిష్టయ్య అన్నారు. ఆలేరు మండలం షారాజుపేటలో గ్రామంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే, బీర్ల ఐలయ్య నేతృత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధికి స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీకి శాసనసభ ఎన్నికలలో ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఈ కార్యక్రమంలో షారాజీపేట వార్డు మెంబర్, పుట్టల స్వామి, మాజీవార్డు సభ్యులు, చిలుక నాగరాజు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంతి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని బుధవారం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు 35వ వార్డ్ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సైదులు, చిన్నపంగ శ్రవణ్ కుమార్, మంద శ్రీనివాస్, ఊర రామకృష్ణ, పొదిలి సత్యనారాయణ, ఉబ్బపల్లి రాజశేఖర్, గూడపూరి శ్రీనివాస్, నాగేందర్, దైద కిరణ్, భరత్, చిన్న, మురళి, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

టీ స్టాల్, వాహనాలను ఢీకొట్టిన కారు

నవతెలంగాణ-కోదాదరూరల్



పట్టణానికి చెందిన కారు డ్రైవర్ అతివేగంగా నడపడంతో టీ స్టాల్,వాహనాలను ఢీకొట్టిన సంఘటన ప్రధాన రహదారిపై మున్సిపాలిటీ కార్యాలయ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పట్టణానికి చెందిన 04 ఎఫ్‌సీ8595 గల కారు దాని డ్రైవరు కారును అతివేగంగా, అజాగ్రత్తగా, నిద్రమత్తులో నడిపి పట్టణంలోని మున్సిపాల్టీ కార్యాలయ ముందు నిలిపిన మున్సిపాల్టీకి చెందిన ఒక ట్రాలీ వెహికిల్‌ను, టీస్టాల్‌ను, మూడుతోపుడుబండ్లను ఢీకొట్టడం అవన్నీ డ్యామేజీ అయ్యాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు.మున్సిపాల్టీ ఆఫీసు డ్రైవరు గుండెల రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ రాము కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో బెర్త్ ఎవరికి..?



- ఇద్దరికీ కీలక పదవులు
- సామాజిక కోణంలో మరొకరికి అవకాశం
- మంత్రి పదవిలపై పెరుగుతున్న డిమాండ్
- త్వరలో ఎంపీ పదవులకు రాజీనామా

తెలంగాణ రాష్ట్ర రెండో ప్రభుత్వంగా ఏర్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో క్యాబినెట్ హోదా గల మంత్రి పదవులు ఎవరికి లభిస్తాయోననే చర్చ జోరుగా నడుస్తోంది. ఉమ్మడి జిల్లాలోని నాయకులకు కీలక పదవులు వస్తాయనే చర్చ జరుగుతోంది.

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండలో 12 నియోజకవర్గాలు ఉండగా నల్గొండ, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేలు సీనియర్ నాయకులుగా ఉన్నారు. వీరికి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో తప్పనిసరిగా కీలక మంత్రి పదవులు వస్తాయని ప్రజల్లో చర్చ జరుగుతుంది. ప్రధానంగా ఉత్తమ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఆ పార్టీ అగ్రనేతలు బుజ్జగించడంతో ఉత్తంకుమార్ రెడ్డి కాస్త వెనక్కి తగ్గారు. ప్రభుత్వంలో కీలక పదవి ఇస్తామని నచ్చజెప్పడంతో ఉత్తమ్‌కుమార్ రెడ్డి దానికి ఒప్పుకున్నట్టు సమాచారం ఈ నేపథ్యంలో ఉత్తమ్‌కుమార్ రెడ్డి క్యాబినెట్లో కీలక మంత్రి పదవి వస్తుందని ప్రజలు భావిస్తున్నారు. కాగా ఉత్తంకుమార్ రెడ్డి గతంలో పీసీసీగా, మంత్రిగా పనిచేసిన అనుభవం కూడా ఉన్నది. ఇప్పటికే 7 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఒకసారి ఎంపీగా గెలిచారు. సుదీర్ఘ అనుభవం ఉండడంతో తప్పనిసరిగా కీలక మంత్రిపదవి కట్టబెట్టనుంది. అదేవిధంగా సీనియర్ నాయకుడైన నల్గొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి మూడు పర్యాయలుగా ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా పని చేశారు. గతంలో కూడా మంత్రి పదవి చేసిన అనుభవం ఉన్నది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా కీలక మంత్రి పదవి వస్తుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నేడు రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసే సందర్భంగా ఆయన తోపాటు మరో ఐదుగురు మంత్రులు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి ఐదుగురిలో ఉత్తంకుమార్ రెడ్డి ఒకరు తప్పనిసరిగా ఉంటారని ప్రచారం నడుస్తుంది. స్పీకర్ ను నిర్ణయించాక రెండోసారి మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని ఆ పార్టీ పెద్దలు చెబుతుండగా అందులో కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అవకాశాలు లభిస్తుందని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నారు.

సామాజిక కోణాల్లో అవకాశం ఇవ్వాలని డిమాండ్...

మంత్రి పదవులు ఇచ్చే విషయంలో ఆ పార్టీ అగ్ర నేతలు సామాజి కోణాలను దృష్టిలో ఉంచుకొని అందరికి న్యాయం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే తమకు అవకాశం ఇవ్వాలని ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధిష్టానం ముందు తమ డిమాండ్ల ను ముందు ఉంచుతున్నారు. గిరిజన కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. బీసీ కోటలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మహిళా కోటాలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి మంత్రి పదవి కోసం అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నట్లు ప్రచారం నడుస్తుంది. తాను సీనియర్ నాయకుడని ఒకసారి ఎమ్మెల్యే ఒకసారి ఎంపీగా పని చేశానని తనకు అవకాశం ఇవ్వాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా మంత్రి పదవి కోరుతున్నారు. తన తండ్రి 12 శాఖలో మంత్రిగా పనిచేశారని కాంగ్రెస్లో సీనియర్ నాయకుడుగా ఉన్నారని ఎన్నికల్లో పోటీ చేయకుండా పార్టీ గెలుపు కోసం కృషి చేశారని ఆ కోటలో తనకు అవకాశం ఇవ్వాలని సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి అధిష్టానానికి కోరినట్లు సమాచారం. కానీ వీరిలో ఒకరికి ప్రభుత్వ చీఫ్ పదవి దక్కే అవకాశం ఉంది.

త్వరలో ఎంపీ పదవులకు రాజీనామా..

ఎంపీగా ఉండి ఎమ్మెల్యేలు గెలిచిన ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు త్వరలోనే తమ ఎంపీ పదవులకు రాజీనామా చేయనున్నారు. ఈ ఇద్దరు ఇప్పటికే ఎమ్మెల్యేగా గెలవడం వల్ల త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంలో ఎంపీ పదువులకు రాజీనామా చేయనున్నట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఉత్తంకుమార్ రెడ్డి మంత్రిగా నేడు ప్రమాణ స్వీకారం చేస్తే ఆ వెంటనే ఎంపీ పదవికి రాజీనామా చేస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరూ రాజీనామా చేయడం వల్ల ఉప ఎన్నికలు వచ్చే పరిస్థితి కల్పించడం లేదు. 2024 ఏప్రిల్ లో జరిగే పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలకు ఐదు నెలల గడువు ఉంది. కాబట్టి ఉప ఎన్నికలు జరిగే అవకాశం లేదు.



కొలాబ్ ఫైల్స్ వెబ్ అప్లికేషన్ ద్వారా పని సులభతరం

కలెక్టర్ అర్వి కర్ణన్
నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కొలాబ్ ఫైల్స్ ఎన్ఐసి వెబ్ అప్లికేషన్ ప్రభుత్వ కార్యాలయాలకు ఎంతో ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ అర్వి కర్ణన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వెబ్ అప్లికేషన్ (కోలాబ్) ఫైల్ గురించి వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా కార్యాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొలాబ్ ఫైల్స్ వెబ్ అప్లికేషన్ జిల్లా కార్యాలయాలకు ఎంతో ఉపయోగ కరం అని, కొలాబ్ ఫైల్స్‌ని విరివిగా వాడుతూ కార్యాలయ పని వేగంగా సులభతరం చేసుకోవచ్చని తెలిపారు. కావలసిన డేటాను సమీకరించు కొనుటకు కూడా వెబ్ అప్లికేషన్ ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటి.డైరెక్టర్, రాకేష్ , ఐటి.మేనేజర్, హైద్రాబాద్ ప్రకాష్, జిల్లా ఇన్ఫర్ మేటిక్స్ అధికారి గణపతి రావు, సిబ్బంది పాల్గొన్నారు.



త్వరితగతంగా లేవి బియ్యాన్ని చెల్లించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ

త్వరత గతంగా లేవి బియ్యాన్ని చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రబీ ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన 32,770 టన్నుల బియ్యం మిల్లర్ల నుంచి రావాల్సిందని వాటిని త్వరత గతంలో చెల్లించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు కష్టం మిల్లింగ్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందజేయాలన్నారు. లేవీ చెల్లింపులు మిల్లర్లు అలసత్వం వహించవద్దని సూచించారు. అంతకుముందు మాడుగులపల్లి మండలంలోని బొమ్మకల్లో వేములపల్లి మండలంలోని సల్గునూరు ఆమనగల్లులో ఐకెపి కేంద్రంలో ఉన్న ధాన్యంను పరిశీలించారు. ధాన్యం ఎక్కడ తడవలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు సివిల్ సప్లై డిఎం నాగేశ్వరరావు అర్డిఓ చెన్నయ్య సివిల్ సప్లై డ్యూటీ జావేద్, ఆర్ ఐ సురేందర్ సింగ్, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ అసోసియేషన్ అధ్యక్షులు గౌర శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



సత్యపాల్ మృతి కార్మిక వర్గానికి తీరనిలోటు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం

నవతెలంగాణ- ఆత్మకూర్ ఎం

మండలంలోని కొరటికల్ గ్రామపంచాయతీలో కారోబారుగా పనిచేస్తూ,గ్రామపం చాయతీ కార్మికుల,ఇతర కార్మిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలను నిర్వహించిన పెండ్యం సత్యపాల్ సేవలు మరువలేనివని, ఆయన అకాల మరణం కార్మిక వర్గానికి తీరని లోటు అని సీఐటీయూజిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. సత్యపాల్ గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు విషయం తెలుసుకున్న, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సి ఐ టి యు) రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి ఆయన బుధవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో సత్యపాల్ పార్థవ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డియూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం ఉపాధ్యక్షులు ఆడపు స్వామి మండల గౌరవ అధ్యక్షులు నోముల స్వామి అధ్యక్షులు గొర్రెల కిష్టయ్య ఉపాధ్యక్షులు రాగటి శ్రీను కార్యదర్శి జ్ఞానేశ్వర్ , సీపీఐ(ఎం) డివిజన్ నాయకులు రచ్చ గోవర్ధన్ పార్టీమండల కార్యదర్శి వేముల బిక్షం, సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్,యూనియన్ జిల్లా మండలంలోని వివిధ గ్రామాల సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లావ్యాప్తంగా 428.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మిచౌంగ్ తుఫాన్ ప్రభావం నల్లగొండ జిల్లాపై కూడా పడింది. దీంతో జిల్లావ్యాప్తంగా మంగళవారం ఉదయం 8:30 గంటల నుండి బుధవారం వరకు మధ్యాహ్నం వరకు అధికారులు తెలిపిన లెక్కల ప్రకారం 428.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అత్యధికంగా దామరచర్ల మండలంలో 40.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకాగా అత్యల్పంగా దేవరకొండలో 0.8 లో మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

మండలాల వారీగా నమోదైన వర్షపాతం దామరచర్ల లో 40.2, త్రిపురారం లో 38.3 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు కాగా అనుముల 25.6, అడవిదేవులపల్లిలో 28.5, మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. తిరుమలగిరి సాగర్ 32.5, మాడుగుల పల్లి లో 31.5, మిర్యాలగూడ 21.9, చందంపేట 10.0, శాలిగౌరారం 17.3, పీఏపల్లి 7.9, తిప్పర్తి 21.3, నార్కెట్పల్లి 6.0, నకిరేకల్ 26.3, నిడమనూరు 28.6, కేతేపల్లి 25.8, కట్టంగూరు 10.8, కొండమల్లపల్లి 3.0, గుర్రంపాడు 4.3, గట్టుప్పల్ 2.0, మర్రిగూడ 1.8, చింతపల్లి 1.9, నల్లగొండ 6.9, చండూరు లో 1.9, మునుగోడు 1.8, చిట్యాల 3.5, కనగల్ 4.0, నాంపల్లి 1.0, దేవరకొండ 0.8, గుండ్లపల్లిలో 0.9, వేములపల్లి 22.0, నేరేడుకొమ్ము పెద్దవూర లో నమోదు కాని వర్షపాతం.



6 గ్యారెంటీలను అమలు చేస్తాం

నవతెలంగాణ-తుర్కపల్లి

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ దానవత్ శంకర్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు అదేవిధంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గెలుపుకు కృషిచేసిన నాయకులు కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే అభ్యర్థికి కూడా ఇంత మెజార్టీ రాలేదన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఐలయ్యకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని అధిష్టానాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్ మండల ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్ పూలపల్లి వెంకటేష్, సోమల వెంకటేశం బాలకృష్ణ, సుదర్శన్ శేఖర్, బొత్త రాములు సత్యనారాయణ రాజు గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల క్రిష్ణ

నవతెలంగాణ-భువనగిరి



రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే అంబేద్కర్‌కు మనమిచ్చే నిజమైన నివాళి అని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల క్రిష్ణ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆ సంఘం ఆధ్వర్యంలో పులమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం పునాదుల పై ఒక జాతిని కానీ నీతిని కానీ నిర్మించలేమన్నారు. కులదారిత సమాజాన్ని కూలదోసి,మానవసమాజాన్ని నిర్మించాలని అంబేద్కర్ భావించారుకానీ నేడు కులాన్ని బలపర్చడం, దాన్ని స్థిరపర్చడం జరుగుతుందన్నారు. కులం ఓటు బ్యాంకు పాలకవర్గాలు పావుగా మారిందన్నారు. కులనిర్మూలన, అంటరాని తనం,సామాజిక న్యాయం, సోదరభావం,ఆర్థిక సమానత్వం, న్యాయం అనే రాజ్యాంగ లక్షాలు కలలు గానే మిగిలిపోయాయన్నారు. మానువాదం సృటించిన జబ్బు కులం అని, అన్ని అసమానతలకు మూలమైన మనుస్మృతి గ్రంథాన్ని ఆయన తగలబెట్టారని తెలిపారు. దేశంలో ఆర్థిక, సామాజిక న్యాయం, కులనిర్మూలన, మతస్వేచ, లక్ష్య లతో నిర్మితమైన రాజ్యాంగం ప్రమాణం చేసి గద్దెనెక్కిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ లక్ష్యాలను నాశనం చేస్తుందన్నారు. తమ అంతిమ లక్ష్య మైన మానువాద రాజ్యం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ పాల్గొన్నారు.



కుంభంను కలిసిన భువనగిరి కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

హైదరాబాద్ గచ్చిబౌలి హోటల్ ఎల్లాలో నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలను బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కలిశారు. వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. రేపు జరగబోయే ఎల్బి స్టేడియంలో ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం గురించి కుంభం అనిల్ కుమార్ రెడ్డితో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడిగేల ప్రదీప్, మైనారిటీ ఉపాధ్యక్షులు పిన్నింటి స్టాన్లీ పాల్గొన్నారు.



ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం బుధవారం పట్టణకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ చెప్పిన ప్రకారం హామీలను అమలు చేయాలని కోరారు. కేసీఆర్ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టణ, గ్రామీణ ప్రజల ఆలోచన విధానాలకనుగుణంగా పనిచేసిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు మార్పు కావాలని కోరుకున్నారని తెలిపారు. పట్టణ ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేశారని తెలిపారు. కేసీఆర్ రూ.200 ఉన్న పింఛన్ రూ.2000 చేయడంతో పాటు ఎన్నికల హామీలో భాగంగా రూ. 3000 ఇస్తానన్న ప్రజలు ఎటు తేల్చుకోలేదన్నారు. ప్రజలకు తాగు, సాగునీరుతో పాటు ఉచితంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను వ్యవసాయానికి అందించడంతోపాటు పరిశ్రమలకు అండగా నిల్చమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మున్సిపాల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య జడ్పిటిసి సుబ్బూర్ బీరు మల్లయ్య పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకార మహోత్సవానికి భారీగా తరలిరావాలి

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 7న హైదరాబాద్లోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రివర్గ ప్రమాణ స్వీకారమహోత్సవానికి నకిరేకల్ నియోజకవర్గ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వీరేశం అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని అసెంబ్లీ ఎన్నికల కోఆర్డినేటర్ జినుకల ప్రభాకర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా వేముల వీరేశం గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేముల వీరేశమును హక్కున చేర్చుకొని తెలంగాణ రాష్ట్రంలోనే భారీ మెజార్టీ అందించరన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవి ప్రమాణం చేయనున్నారని, వెంటనే ఆరు గ్యారెంటీ లపై చట్టరూపంగాడానికి మొదటి సంతకం చేయనున్నారని ఆయన తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

మొక్కు తీర్చుకున్న స్వామి



నవతెలంగాణ -చిట్యాల టౌన్

నల్గొండ, మునుగోడు ఎమ్మెల్యేలుగా కోమటిరెడ్డి బ్రదర్స్, నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశం లు భారీ మెజారిటీతో విజయం సాధించడంతో... చిట్యాలకు చెందిన వారి అభిమాని, యూత్ కాంగ్రెస్ నాయకులు వీసం రాజు బుధవారం మోకాళ్లపై మెట్లు ఎక్కుతూ చెరువుగట్టు రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్నారు. 353 మెట్లను మోకాళ్ళతో ఎక్కి సాహసానికి ఒడిగట్టాడు. ఈ సందర్భంగా చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఇతర నాయకులు అభినందనలు తెలిపారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్

నవతెలంగాణ-కోదాదరూరల్

పేకాటరాయుళ్ల అరెస్టయిన సంఘటన రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తొగర్రాయి గ్రామ శివారులోని మామిడి తోటలో బుధవారం చోటుచేసుకుంది.ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం స్నేహితులు అయిన నేరేడుచర్ల నివాసులు అమరగాని నరేశ్, పూసపాటి నరేష్, చింతకుంట్ల సాయి, మేళ్లచెరువు నివాసి పశ్య నవీన్‌రెడ్డి, హుజూర్‌నగర్ నివాసి షేక్‌మదార్ తొగర్రాయి గ్రామ శివారులోని కూచిపూడి రోడ్‌లో గల మామిడి తోటలో అక్రమ సంపాదన కోసం డబ్బులు పెట్టి పేకాట ఆడుతుండగా, నమ్మ దగిన సమాచారం మేరకు రూరల్ పోలీసులు వారిని పట్టుబడి చేసి రూ.6,210 నగదు, రెండు మొబైల్ ఫోన్లు, 52 పేక ముక్కలను పంచుల సమక్షములో స్వాధీనం చేసుకున్నారు.కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో శాసనసభ్యులపై ఉన్న వ్యతిరేకతే ...

బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ శాసన సభ్యులపై ఉన్న వ్యతిరేకితే ఆ పార్టీని ముంచింది.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలు ఉండగా ఒక్క సూర్యాపేట నియోజకవర్గంలో జగదీశ్‌రెడ్డి తప్ప మిగతా 11నియోజకవర్గాలలో బీఆర్ఎస్ శాసనసభ్యుల ఓటమికి ప్రధాన కారణమైంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై ప్రేమ కంటే కూడా బీఆర్ఎస్ శాసనసభ్యులపై ఉన్న వ్యతిరేకత కాంగ్రెస అభ్యర్థులు అధిక మెజార్టీతో గెలవడానికి కారణమైందని ఆ పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు.ముఖ్యంగా శాసనసభ్యులు ఆ నియోజకవర్గాలలో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించకపోవడం నియోజకవర్గాల్లో కొంతమంది తమకు అనుకూలమైన అనుచరులకే ప్రాధాన్యమివ్వడం, అవినీతికి పాల్పడడం ఓడిపోవడానికి కారణాలయ్యాయి.అదేవిధంగా చట్టబద్ధంగా ఎన్నికైన గ్రామాల సర్పంచులకు, ఎంపీ పీ లకు,జెడ్పీటీసీ లకు,ఎంపీ టీసీ లకు, మున్సిపల్‌చైర్మెన్లకు,కౌన్సిలర్లకు వారి అధికారాలను వారు స్వేచ్ఛగా స్వతంత్రంగా నిర్వహించుకునే హక్కు లేకుండా వారిపై పెత్తనం చేయడం కూడా ఆ ప్రజాప్రతినిధులు తమ అసంతృప్తిని తెలిపారు.అయినా శాసనసభ్యులు పట్టించుకోలేదు. ఇది కూడా ఒకరకంగా శాసనసభ్యులపై అసంతృప్తి పెరిగింది.కొంతమంది శాసనసభ్యులు అధికారం అడ్డుపెట్టుకొని మాయమాటలు చెప్పుకుంటూ అవినీతికి పాల్పడుతూ కోట్ల రూపాయలు సంపాదించడం కూడా వారి ఓటమికి కారణమైంది.ముఖ్యంగా రాష్ట్రంలో బీఆర్ఎస్ గాలి ఉందని ఆ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని బలమైన నమ్మకంతో శాసనసభ్యులు ఉన్నారు.పదేండ్లుగా బీఆర్ఎస్ అధికారంలో ఉండడం ,ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం ఆ పార్టీ ఓటమికి కారణమైంది.అంతే కాకుండా 58 సంవత్సరాలు ఉన్న ఉద్యోగుల విరమణ వయస్సు 61 సంవత్సరాల పెంచడం నిరుద్యోగులు ఉద్యోగాల భర్తీ చేయకపోవడం వల్ల ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ఉన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి కోచింగులు తీసుకున్నప్పటికీ ప్రభుత్వంఉద్యోగాల భర్తీ చేయకపోవడం వల్ల తీవ్ర నిరాశకు గురయ్యారు.దళితబంధు, బీసీబంధు వంటి పథకాలు నిజంగా అర్హులు కాకుండా ఎమ్మెల్యేలు వారికి అనుకూలమైన వారి పార్టీ అనుచరులకే ఇవ్వడం వల్ల కూడా అనుకూలత కంటే కూడా పది రెట్లు వ్యతిరేకత ఎక్కువైంది. ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు కూడా ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారు.వారి సమస్యలను సకాలంలో పరిష్కరించకపోవడం పీఆర్సీ సకాలంలో ఇవ్వకపోవడం డీఏలను విడుదల చేయకపోవడం వంటివి సకాలంలో అమలు చేయకపోవడం ప్రతినెలా ఒకటో తేదీన ఇవ్వాల్సిన జీతాలు 12 ,13వ తేదీ వరకు ఇవ్వకపోవడం వలన కూడా ఉద్యోగుల్లో పెన్షనల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.ఉద్యోగ సంఘాల రాష్ట్రస్థాయి నాయకులు ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించడం కూడా ఉద్యోగ నిరాశ నెలకొన్నది గ్రామాలలో ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లును మంజూరు చేస్తామని చెప్పినప్పటికీ అవి అమలు కాకపోవడం, కొత్త రేషన్ కార్డులను, కొత్త పెన్షన్లను మంజూరు చేయకపోవడం ప్రభుత్వానికి మైనస్‌గా మారింది.బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత స్థానిక శాసనసభ్యులపై ఉన్న వ్యతిరేకత ఆ పార్టీకి నష్టం కల్పించింది.





అసమానతలు లేని సమాజం కోసం పోరాడుదాం

- డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ స్ఫూర్తితో భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమిద్దాం
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

నేటికీ సమాజంలో కొనసాగు తున్న కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా కుల నిర్మూలన కోసం, అసమానతలు లేని సమాజం కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 47వ వర్ధంతి స్ఫూర్తితో భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చినారు. బుధవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 47 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కులం పునాదులపై జాతిని గాని నీతిని గాని నిర్మించలేమని కుల ఆధారిత సమాజాన్ని కూలదోసి అసమానతలు లేని సమాజాన్ని స్థాపించాలనే లక్ష్య సాధన కోసం ఆనాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పోరాడాడని తెలిపారు. వారి స్ఫూర్తితో నేటికీ కొనసాగుతున్న ఈ అసమానతలపై ప్రత్యక్ష ఉద్యమాలు కొనసాగించాల్సిన అవసరముందన్నారు. ఆనాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అన్ని వర్గాల కోసం భారత సమాజ మనుగడ కోసం, పరిపాలన సౌలభ్యం కోసం ప్రజలందరికీ హక్కులు, విధులు, చట్టాలు, ప్రజాస్వామ్యం, సామ్యవాదం లౌకిక తత్వ పరిరక్షణ కోసం రాజ్యాంగాన్ని రూపొందించి అమలు చేశారన్నారు. నేటి మనువాద మతోన్మాద బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అందులో ఉన్న అనేక అంశాలను తొలగిస్తూ భారత రాజ్యాంగాన్ని ఎత్తివేసి దాని ప్లేస్ లో మనువాద సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టాలనే కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ అసమానతలకు మూలమైన మనస్మృతి, మన ధర్మ శాస్త్రాన్ని బాహటంగా బలపరచడం ఏమిటని బీజేపీ ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. మన రాజ్యాంగం అంటరాని తనాన్ని నిర్మూలించిందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కల్పించిందని వాటిని కాపాడడం కోసం ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, సామాజిక న్యాయం కోసం మనమందరం ఐక్యంగా పోరాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మా, గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ, సిపిఎం భువనగిరి మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, ఎండి.సలీం పాల్గొన్నారు.



ఆకుల సోమన్న వర్ధంతి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ రైతు సంఘం డివిజన్ నాయకులు ఆకుల సోమన్న వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నర రాఘవరెడ్డి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు ఏర్పుల తాజేశ్వర్, వంటపాక కృష్ణ, సాకుంట్ల నరసింహ పాల్గొన్నారు.

మదర్ సాహెబ్ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు



నవతెలంగాణలి-ఆలేరుటౌన్

ఆస్థాన హజరత్ సయ్యద్ అహ్మద్ బదియుద్దీన్ పీర్ కుత్బుల్ జిందాషా మదర్ సాహెబ్ రుసూ ఉత్సవాలు, ఈ నెల 8వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు, హజ్రత్ మాదారు హుస్సేన్ హాలీ, బీజని మధు కుమార్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 1:30 గంటలకు గంధం ఊరేగింపు కాటమయ్య నగర్ లోని మదర్, బీజన మదుకుమార్ ఇంటి నుండి, రామసముద్రం బైపాస్ రోడ్డు లో దర్గా వరకు నిర్వహించబడుతుందన్నారు. నాలుగున్నర గంటలకు దాంబాల్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ముఖ్య అతిథులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ , గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య, గొంగిడి సునీత, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ , మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఫిష్, గోట్ డెవలప్మెంట్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులు హజరు కానున్నారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..

రేవంత్ రెడ్డిని ఎంపిక చేయడం పట్ల హర్షం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడం పట్ల చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా, రాహుల్, కేసీ వేణుగోపాల్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ.. కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీని నడిపించిన నాయకుడిని సీఎంగా నియమించడంతో కార్యకర్తలకు సంతోషంగా ఉందని అన్నారు.



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజపేట

మండలం రఘునాథపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కార్తీక మాసం బహుల పక్షము నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో, ఆలయ కమిటీ సభ్యుడు తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ పెళ్లిరోజు సందర్భంగా సతీసమేతంగా శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు శ్రీ సాయి కిరణ్ చార్యులు వారికి వేదమంత్రోచనాలతో శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి వేద ఆశీర్వచనం చేశారు, అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు, భాస్కర్ దంపతులకు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చింతకింది రామదాసు, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, గ్రామ సర్పంచ్ గాడి పెళ్లి శ్రవణ్ కుమార్, గౌరాయపల్లి ఎంపీటీసీ సామల పద్మ ప్రభాకర్, చిన్న గౌరాయపల్లి ఉపసర్పంచ్ గంజి పాండురంగం, ఆలయ కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు, బంధుమిత్రులు ,తదితరులు భాస్కర్ దంపతులకు ఈ సందర్భంగా పెళ్లిరోజు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

పేదలకు ఆవాస భరోసా ఏర్పాటు



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఇల్లు లేని 25 మంది నిరుపేద కుటుంబాలకు ప్రతి నెల రూ.1000 చొప్పున అందించే విధంగా భోగవెల్లి సునీత మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆవాస భరోసా కార్డులను బుధవారం అందించినట్లు శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ వెంకటరమణచౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన భార్య జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇల్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటున్న పేదల కోసం ఆవాస భరోసా అనే పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.

తాటి చెట్టు పై నుండి పడిన గీత కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలి

- కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు

మాటూరి బాలరాజ్ గౌడ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన బండారి సత్తయ్య తండ్రి బాలయ్య 52 సంవత్సరాలు కులము గౌడ్ వృత్తి కల్లుగీత వృత్తిలో భాగంగా శుక్రవారం రోజున సాయంత్రం ఐదు గంటల సమయంలో బోయ సాంబయ్యకు చెందిన పొలంలో తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి జారి కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి పక్కనే పొలం పనుల్లో ఉన్న గ్రామస్తులుచూసి ఆస్పత్రికి తరలించారు భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బండారు సత్తయ్యను తెలంగాణ కలుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మాటూరు బాలరాజ్ గౌడ్ పరామర్శించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సత్తయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వెంటనే నష్టపరిహారం అందించి ఐదు లక్షల రూపాయలు సహకారం అందించాలని కోరారు.

అంబేద్కర్ వర్ధంతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అంబేద్కర్ వర్ధంతి సభను ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అలాగే జూనియర్ లైన్మెన్‌గా పదోన్నతి పొందిన మైనం ఊషయ్యకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్స్ వారు మాట్లాడుతూ మైనం ఊషయ్య గత 20 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలో వృత్తిని కొనసాగించి నేడు జూనియర్ లైన్మెన్‌గా పదోన్నతి పొందినందుకు చాలా సంతోషంగా ఉందనీ తెలిపారు. అనంతరం ఉషయ్య మాట్లాడుతూ తనకు విద్యుత్ సంస్థలో పదోన్నతి రావటం చాలా సంతోషంగా వుందనీ తెలిపారు. తాను గత రెండు సంవత్సరాలుగా ప్రకాశం బజార్ సబ్ స్టేషన్‌లో విధులు నిర్వహించి నేడు శాంతి నగర్ సబ్‌స్టేషన్‌కు వెళుతున్నందుకు చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిట్యాల రాజు, అడిషనల్ సెక్రెటరీ వంగూరి యాదగిరి, ఎస్సీ ఎస్టీ జూనియర్ లీడర్ కత్తుల జోగయ్య, ఎస్సీ ఎస్టీ బహుజన విద్యుత్ సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ చింత ఎల్లయ్య గారు, మరియు ప్రకాశం బజార్ లైన్ మెన్ అద్దెల నర్సింహ రెడ్డి, కాసర్ల సాగర్ రెడ్డి (జూనియర్ లైన్ మెన్), గారు లింగారెడ్డి (అర్టిసన్), మరియు గారు మరియు డిస్ట్రిక్ట్ లీడర్ పోతేపాక దశరథ, వంగూరి వెంకన్న, పోతేపాక అజయ్, శ్రీకాంత్, సునీల్, వంగూరి సునీల్ కుమార్, పెరిక శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

